# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 23.08.2022

## రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న రాజాసింగ్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేసి, క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

బీజేపీ శాసనసభ్యుడు రాజాసింగ్ మత విద్వేషపూరిత చర్యలకు పాల్పడుతున్నారు. మహ్మద్ ప్రవక్తను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలకు, మత సామరస్యానికి విఘాతం కల్పిస్తున్నారు. దీనికి గాను వారి అధినాయకత్వం పార్టీ నుండి రాజాసింగ్‌ను బహిష్కరించి చేతులు దులుపుకోవడంతోనే సరిపోదు. అతనిని పార్టీ నుండి తక్షణమే బహిష్కరించాలి. రాజాసింగ్ శాసనసభ సభ్యతాన్ని రద్దు చేసి, చట్టరీత్యా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

ఒక శాసనసభ్యుడిగా బాధ్యతాయుతంగా వ్యహరించాల్సిన రాజాసింగ్ ప్రతీసారి ప్రజలను మత ప్రాతిపదికన చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారు. తరచుగా వారి ప్రకటలు విద్వేశపూరితంగా, హిందు, ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉంటున్నాయి. ఈ మధ్య శిల్పారామంలో జరిగిన మునావర్ షో సందర్భంగా కూడా ఇదే విధంగా ప్రవర్తించారు. ఈ రోజు అరెస్టు చేసిన తర్వాత కూడా తన పద్ధతి మార్చుకోకుండా పోలీసు స్టేషన్‌లో ఉండి కూడా తన రెండవ వీడియోను కూడా విడుదల చేస్తానని చెప్పడం చూస్తే, అతని విద్వేష రాజకీయాలు ఎంతటి పరాకాష్టకు చేరాయో అర్థమవుతున్నది. నూపూర్‌శర్మ వివాదస్పద వ్యాఖ్యలు ప్రపంచవ్యాపితంగా ప్రకంపనలు సృష్టించిన తర్వాత కూడా బీజేపీ నాయకత్వం మాటల్లో, చేతల్లో ఎలాంటి మార్పు రాకపోవడం చూస్తే ఇది బీజేపీ ప్రణాళికలో భాగంగానే చూడాల్సి వస్తుంది. ఇది దేశానికి చాలా ప్రమాదకరం.

ఎమ్మెల్యే రాజాసింగ్ శాసనసభ ప్రతిజ్ఞకు భిన్నంగా వ్యవహరించి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నందున అతని శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) కోరుతున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి